



# ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
4-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 182

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


- 99 రోజుల కార్యాచరణలో అందరూ భాగస్వామ్యం కావాలి
- ఈ 99 రోజులు కలెక్టర్లు జిల్లా వీడి రావద్దు
- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సకాలంలో బిల్లుల చెల్లింపు
- గ్రామస్థాయి నుంచి ప్రజాప్రతినిధుల భగస్వామ్యం ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు

## విద్యావ్యవస్థలో మార్పులపై
# ప్రజలకు అవగాహన

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్దిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయంలో కలెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశర చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి.



2లో





## పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న
# పశ్చిమాసియా

### ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు..టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబుల దాడి

- కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా హతమైనట్లు ప్రకటన
- ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి
- యూఏఈలో చమురు కేంద్రంపై కూడా
- లెబనాన్‌లో ఇజ్రాయెల్ భూతల పోరు
- అవసరమైతే ఇరాన్‌లో కూడా: ట్రంప్
- టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణుల వర్షం
- ఐఆర్‌జీసీ కమాండ్ సెంటర్ కూడా: యూఎస్

**టెహ్రాన్,ప్రభాత సూర్య:** ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుస బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకుపడుతోంది. ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. సోమవారం రాత్రి పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన, ఇతర మౌలిక సదుపాయాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. కాగా, తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవడంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళవారంనాడు ఢీకొంది.

2లో

## మూసీ ఒడ్డున భారీ
# అక్రమ నిర్మాణం

- నార్సింగ్‌లో నిర్మాణంలో ఉన్న వెంచర్ వద్ద ధర్న
- కవిత ధర్నాను అడ్డుకున్న పోలీసులు
- హైడ్రాకు అక్రమాలు కనిపించడం లేదా అని ప్రశ్న

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. నార్సింగిలోని ఓ వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాల్లో తరలిస్తుండగా.. జాగృతి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అంతకుముందు మూసి నది పక్కన నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌పై కవిత ఆరోపణలు చేశారు.



## ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

- హనుమాన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన డిప్యూటి సిఎం
- అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు
- ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్

2లో

## రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు

- బీహార్ నుంచి ఎంపిక చేసిన బిజెపి
- మొత్తం 9మంది అభ్యర్థలను ప్రకటించిన పార్టీ

## తెలంగాణలో అప్పు చేయకుండా
# పూటగడవని స్థితి



- ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

2లో

## రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

ఆ ఇద్దరు ఎవ్వరో నేడు తెలుస్తుంది: పిసిసి చీఫ్



2లో

2లో



## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

- ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను

# పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా

(మొదటి పేజీ తరువాయి)

దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు. కాగా, ఇరాన్ దాడులపై ట్రంప్ మంగళవారంనాడు మరోసారి హెచ్చరికలు చేశాయి. సుదీర్ఘమైన దాడులకు తాము సిద్ధమని, తొలుత నాలుగు, ఐదు వారలు అనుకున్నప్పటికీ అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగించే సత్తా కూడా తమకుందని చెప్పారు.

తాజా దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా మృతి చెందినట్టు 'ది స్పెక్టేటర్ ఇండెక్స్' వెల్లడించింది. రెండు రోజుల క్రితమే ఇరాన్ రక్షణ మంత్రి అమిర్ సనీర్జాదే ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందాడు. దీంతో వెంటనే కొత్త రక్షణ మంత్రిగా అల్-రేజా బాధ్యతలు చెపట్టారు. అల్ రేజా ఇంతకుముందు డిప్యూటీ రక్షణ మంత్రిగా ఉండేవారు. తాజాగా అల్‌రేజా కూడా తమ దాడుల్లో మరణించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం అధికారికంగా ఈ వార్తను ధ్రువీకరించలేదు. ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్‌లోని నటాంజ్ అణు శుద్ధి కేంద్రంపై దాడి జరిగినట్టు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా ఈ దాడిని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇఎం) ధ్రువీకరించింది.



దాడుల తర్వాత సేకరించిన హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించామని, నటాంజ్ న్యూక్లియర్ సైట్ వద్ద స్టక్చ్రల్ డ్యామేజ్ జరిగిందని తెలిపింది. ఫెసిలిటీ ప్రవేశద్వారం వద్ద ఉన్న భవంతులకు నష్టం జరిగినట్టు కనిపిస్తోందని పేర్కొంది. అయితే రేడియేషన్ లీక్ అయిన సంకేతాలు ఏమీ లేవని వెల్లడించింది. ఇజ్రాయెల్ గత ఏడాది ఇరాన్‌పై 12 రోజుల పాటు దాడి జరిపింది. ఆ దాడిలో నటాంజ్ అణుశుద్ధి కేంద్రానికి భారీ నష్టం వాటిల్లింది. ఆ సమయంలో అమెరికా సైతం నటాంజ్, మరో రెండు అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. తాజాగా మరోసారి నటాంజ్ న్యూక్లియర్ సైట్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసినట్టు ఐఏఈఏలో ఇరాన్ రాయబారి ఆదివారంనాడు వెల్లడించారు. అయితే దీనిని ఐక్యరాజ్యసమితి అణు నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాస్సీ తోసిపుచ్చారు. దాడి జరిగిందనడానికి ఎలాంటి సాక్ష్యం లేదన్నారు. వాస్తవ సమాచారం కోస ఇరాన్ న్యూక్లియర్ రెగ్యులేరటీ అథారిటీని సంప్రదిస్తున్నట్టు చెప్పారు. కాగా, ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టినప్పటి నుంచి ఇంతవరకూ 787 మంది పౌరులు మరణించినట్టు ఇరాన్ అధికారులు తెలిపారు. వీరిలో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబానికి చెందిన మరో నలుగురు, పలువురు సైనిక ఉన్నతాధికారులు ఉన్నారు. ఇజ్రాయెల్ దాడిని దురాక్రణ చర్యగా అభివర్ణించిన ఇరాన్.. వెనక్కి తగ్గేదిలేదని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది.

# ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

అమరావతి,మార్చి 3(ఆర్ఎన్ఎ):రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం వన్యప్రాణుల సంరక్షణ కోసం ఎపి ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టు ప్రారంభోత్సవంను మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని చెప్పారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ - వన్యప్రాణుల సంఘర్షణను నివారించి, సహాయం అందించే 'హనుమాన్' ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ చరిత్రలో నేడు కీలకమైన రోజన్నారు.



హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ - వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడం, పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ బాధ్యత అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రాజెక్టులో 100 వాహనాలను అటవీ శాఖకు అందించామని పవన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19 అత్యవసర సహాయ బృందాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఏడు చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో గాయపడిన, మరణించిన వారికి 4 కోట్ల రూపాయల పరిహారం చెల్లించామన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పంట నష్ట పరిహారం ఇస్తున్నామని వెల్లడించారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వన్యప్రాణి సంరక్షణను బాధ్యతగా చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూమిపై మనుషులతో పాటు జంతువులకూ స్థానం ఉందని ఆయన అన్నారు. హనుమాన్ ప్రాజెక్టును పకడ్బంధీగా రూపొందించిన అటవీ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కార్యక్రమంలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన వన్యప్రాణుల సంరక్షణ ప్రదర్శనను పవన్ తిలకించారు. అటవీ వన్యప్రాణి సంరక్షణలో పాలుపంచుకున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీ శాఖకు రెస్క్యూ వాహనాలు, అంబులెన్సులను డిప్యూటీ సీఎం పవన్ అందజేశారు.

# రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు. ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ. 1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ. 12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ. 2.5 లక్షల కోట్లు, రహదారులు రూ. 1.85 లక్షల కోట్లు, రైల్వే బడ్జెట్ కేటాయింపులు రూ. 36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ. 40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ. 12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ. 14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ. 50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ. 80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ. 21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ. 9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ. 2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ. 60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ. 10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(÷ూం÷ూఅఎ) పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ. 10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్-నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి - మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు.

# విద్యావ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన

(మొదటి పేజీ తరువాయి)

విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలని సీఎం అన్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అధికారులు, కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలు, పాలనాపరమైన సంస్కరణలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.మరోవైపు పలువురు కలెక్టర్లపై సీఎం సీరియస్ అయ్యారు. కొంత మంది కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండటం లేదన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అలాంటి వారు తమ పని తీరు మార్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ఈ గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను పరుగులు పెట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. 99రోజుల పాటు జిల్లాను విడిచి వెళ్లొద్దని సీఎం ఆదేశించారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు.. సీఎస్ కె.రామకృష్ణారావు అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే లక్ష్యంతో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోందన్నారు. జిల్లాల్లో బాగా పని చేసిన కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు దిశానిర్దేశర చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తుంది. అయిదు దశల్లో 99 రోజుల పాటు జరిగే కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తున్న ప్రణాళిక శాఖ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ ,ఏప్రిల్ 16న మండల స్థాయిలో , మే 2న నియోజకవర్గ స్థాయి , మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని ఆ శాఖ వెల్లడించింది.

# రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు



భారతీయ జనాతా పార్టీ 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం నాడు ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు. బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్,-అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్,-ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ,-హర్యానా నుంచి సంజయ్ భాటియా,ఒడిశా నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్,-పశ్చిమబెంగాల్ నుంచి రాహుల్ సిన్హాలను ఎంపిక చేసింది. సంజయ్ భాటియా 2019 నుంచి 2024 వరకూ కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆనయ కర్నాల్ నుంచి రికార్డు స్థాయిలో 6,56,142 ఓట్ల అధిక్యంతో గెలిచారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం హిమంత బిశ్వా శర్మ ప్రభుత్వంలో రవాణా, హిల్ ఏరియాస్ డవలప్‌మెంట్, కో-ఆపరేషన్ తదితర శాఖలు నిర్వహిస్తున్నారు.

# వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు.

# మూసీ ఒడ్డున భారీ అక్రమ నిర్మాణం

మధ్యాహ్నం నుంచి ఆ వెంచర్ వద్దే బైఠాయించారు. సాయంత్రం సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే ధర్నా కొనసాగించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చే వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. మూసీని ఆనుకుని భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పేదల ఇళ్లు కూలుస్తూ రియల్ ఎస్టేట్‌వెంచర్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నార్సింగి పరిధిలోని మూసీ నదిని ఆక్రమించి శ్రీ ఆదిత్య లగ్జరీ అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్నారని కవిత ఆరోపించారు. నది పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఈ వెంచర్ సాగుతోందని ఆమె మండిపడ్డారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ప్రాజెక్టుపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో సామాన్యుల ఇళ్లను తొలగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ భారీ వెంచర్‌ను ఎందుకు చూడటంలేదని ఆమె నిలదీశారు. పేదల గూడు చెడగొట్టే హైడ్రా అధికారులకు ఈ అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, కేవలం పేదలపైనే ప్రతాపం చూపడం సరికాదని కవిత హితవు పలికారు. రియల్ ఎస్టేట్ మాఫియా అండతోనే ఇలాంటి భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. సామాన్యుల పక్షాన నిలబడి తమ పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా కవిత స్పష్టం చేశారు. ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆమె గుర్తు చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# బోనగిరి గణేష్ మృతి తీరని లోటు





**ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు...**

ఆలేరు మార్చి 3 ప్రభాత సూర్య: సిపిఎం ఆలేరు పట్టణ మాజీ నాయకుడు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి గణేష్ మొదటి వర్ధంతి సమావేశం ఆలేరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ భువనగిరి గణేష్ మరణం ఆలేరు ప్రాంత యువజన ఉద్యమానికి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని తెలిపారు. గణేష్ విద్యార్థి సంఘము నుండి విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొని అనంతరం యువజన ఉద్యమం పార్టీలో శాఖ కార్యదర్శి స్థాయికి ఎదిగాడని అతను బతికింతకాలం సమాజంలోని అన్ని వర్గాలు పేదలు కార్మికుల కోసం సిపిఎం పార్టీ నాయకత్వంలో జరిగిన ప్రతి పోరాటంలో ముందుండి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అతని నిరంతరం ప్రజల కోసం పనిచేయాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల సాధన కోసం బలమైనయువజన ఉద్యమాన్ని నిర్మించాలని అనేక సార్లు ఆ మార్గంలో ప్రయత్నించాలని కానీ కాలం అనారోగ్యం పేరుతో అతన్ని మన నుండి దూరం చేసిందని అన్నారు. భువనగిరి గణేష్ యువజనుల కోసం క్రీడలు సాంస్కృతిక రంగాల్లో ముందుండాలని కాంక్షించి సంఘం పేరుతో ప్రతి సంవత్సరం క్రీడలు సాంస్కృతిక రంగాల్లో యువతకు ప్రోత్సాహం అందించే విధంగా డివైఎఫ్ఐ కార్యక్రమాలను నిర్మించే వాడిని అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలు కార్మికులు కర్షకులు పేదలు యువజనులు అందర్నీ సమీకరించి బలమైన ప్రజాతంత్ర ఉద్యమం నిర్మించడమే భువనగిరి గణేష్ కు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్ ,పిసిఎస్ మాజీ చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్, ఉద్యమాను బాలరాజు మొరిగాడి అజయ్, చెన్న రాజేష్, వడ్డేమాన్ విప్లవ్, కాసుల నరేష్, మాదాని నవీన్ ,యాసారపు ప్రసాద్, మొరిగాడి లక్ష్మణ్, గొడుగు దాస్, కొలుటూరి ఉపేందర్, ఎండి బాబా, శివ, రేగోటి ప్రశాంత్ ,ఎక్కాల్దేవ్ భాస్కర్, చెక్క పరశురాములు తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ ఒకటి 2026 నుంచి దేశ వ్యాప్తంగా జరిగే

# కుల గణనలో బీసీలను చేర్చాలి

**బీసీలను లెక్కించకుంటే కులగణను బహిష్కరిస్తాం.**
**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**ప్రభాత సూర్య (మార్చి 3) మాడువలపల్లి ప్రతినిధి:** 2026 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి దేశవ్యాప్తంగా జరగనున్న జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో జరిగిన సమావేశంలో లింగంగౌడ్ మాట్లాడుతూ 1931 సంవత్సరంలో జరిగిన కులగణన తర్వాత బీసీల మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా గత సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీన జనగణతో పాటు కులగణను కూడా చేపడతామని నిర్ణయం తీసుకున్నారని కానీ జనవరి 22, 2006 రోజున కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 33 ప్రశ్నలతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఈ నోటిఫికేషన్ లో 12వ ప్రశ్న లో మీరు ఎస్సీనా, ఎస్టినా లేదా మీరు ఇతరుల అని అడిగిందని ఇతరులు అన్నచోట ఓబీసీ నా అని ప్రశ్నావళిలో అని అడిగితే కేంద్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏముందని జాజుల ప్రశ్నించారు. ఓబీసీ కాలాన్ని ప్రత్యేకంగా చేర్చక పోవడం మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 70 కోట్ల మంది బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. బీసీల జనాభా ఎంత ఉందో తేలుకుంటే బడ్జెట్, విద్యా, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా ఒక హక్కుగా చట్టబద్ధంగా దక్కకుండా పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ కులగణను కూడా చేర్చాలని లేకపోతే దేశవ్యాప్తంగా జరిగి కులగణను బహిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ధోనీటి శేఖర్ నక్క నాగరాజు బొమ్మకంటి హరి మహేశ్ వంశీ శ్రీనివాస్ యాదవ్, రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నార్

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు మార్చ్ 3 ప్రభాత సూర్య :** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పవిత్ర మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇసుక బావి కాలనీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యునూస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నగేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

## సర్పంచ్ కల్లూరు అనిత వెంకట్ రెడ్డి



**మాడ్గులపల్లి, //ప్రభాత సూర్య (మార్చ్ 3) ప్రతినిధి :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఆపదలో ఉన్న ఎంతో మందికి వరం లాంటిదనిఇస్కబావిగూడెంగ్రామ పంచాయతీ సర్పంచ్ కల్లూరి.అనిత – వెంక ట్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన తంగేళ్ల సతీష్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక సహాయం కోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ముఖ్య మంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకా రంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి తంగేళ్ల సతీష్ రెడ్డి కి మంజూ రైన రూ 24 వేల చెక్కును మంగళ వారం గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంచిగంటి నాగిరెడ్డి నాయకులు మంచి కంటి జగన్ రెడ్డి, పోతురాజు చంద్రయ్య, సతీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎం.అనూషకు పీహెచ్.డీ.



**పటాన్చెరు మార్చ్ 3 ప్రభాత సూర్య :** మండలం లోని ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఎం.అనూషను డాక్టరేట్ వరించింది. 'బయోలాజికల్ మ్యాట్రిక్స్ లో ఎంచుకున్న ఔషధాల అంచనా కోసం ఎల్సీ–ఎంఎస్/ఎంఎస్ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంరెడ్డి గొడెల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అనూష పరిశోధన, మానవ ప్లాస్మాలో క్యాన్సర్ నిరోధక ఔషధాలైన అస్కిమినిబ్, ఫ్రక్విన్టినిబ్, లుర్బినెక్టెడిన్ లను లెక్కించడానికి సున్నితమైన ఎల్సీ–ఎంఎస్/ఎంఎస్ పద్ధతులను అభివృద్ధి చేసి ధృవీకరించినట్టు తెలియజేశారు. ధృవీకరించబడిన పద్ధతులు అద్భుతమైన ఖచ్చితత్వం, ఖచ్చితత్వంతో పాటు స్థిరత్వాన్ని చూపించాయన్నారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండడంతో పాటు, ఫార్మకోకైనెటిక్, జీవ లభ్యత, క్లినికల్ అధ్యయనాలకు అనుకూలతను ప్రదర్శించాయని వివరించారు. అనూష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన కోట గోడ



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 03(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పిఏసిఎస్ గోదాం పక్కన కోటగోడ పై విపరీతంగా కంపచెట్లు పెరిగి ప్రమాదకరంగా శిథిలావస్థకు చేరుకుంది. చుట్టుపక్కల ప్రజలు కాలనీకి పోయే దారిలో ఉండడంతో ఎప్పుడు కాలనీవాసుల పైన కూలుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు స్పందించి శిథిలావస్థలో ఉన్న కోట గోడను తొలగించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు .

## కాల్వలను సందర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ...





**ఆలేరు మార్చి 3 ప్రభాత సూర్య.. :** ఆలేరు మండలం శారజిపేట, గోలనుకొండ ప్రాంతాల్లోని కాల్వలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయి లయ్య పరిశీలించారు. అశ్వారావుపల్లి నుండి వచ్చే కాల్వల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. శార జిపేట, గోలనుకొండ గ్రామాల చెరువులు నిండేలా అవ సరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి సౌకర్యాల అభివృద్ధి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. రెండు మూడు చోట్ల కాల్వలు మరమ్మతులు చేయడం ద్వారా నీటి ప్రవాహం సక్రమంగా జరుగుతుందన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టి కాల్వలను పునరుద్ధరించాలన్నారు. ఇలా చేయడం తో శారజిపేట, గోలనుకొండ గ్రామాల చెరువులు నిండి రైతులకు సాగునీరు అందుతుందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రైతుల విజ్ఞప్తి మేరకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండరాజు వేంకటేశ్వర రాజు, శారజిపేట గ్రామ సర్పంచ్, కంతి మధు గొలనకొండ గ్రామ సర్పంచ్ ఇందూరు యాదిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు రచ్చ ఆంజనేయులు అఖిల్ బీమా గాని హరిబాబు తదితరులు పాల్గొన్నారు.





## ఇఫ్తార్ విందులో పాల్గొన్న అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి

**అమీన్పూర్ మార్చ్ 3 ప్రభాత సూర్య :** మండలం లోని ఇసుక భావి కాలనీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యునూస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యూసుస్, కో ఆప్షన్ సభ్యులు యూనుస్, సీనియర్ నాయకులు, మైనారిటీ మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్



**అమీన్పూర్ మార్చ్ 3 ప్రభాత సూర్య :** మండలం లోని ఇసుక బావి కాలనీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యునూస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపిపి దేవానందం, నగేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.



## సిరిపురంలో చంద్రగ్రహణం సందర్భంగా విశేష ఆచారం

ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 03: చంద్రగ్రహణం సందర్భంగా హత్నూర మండలం సిరిపురం గ్రామానికి చెందిన సారా భారతమ్మ లింగం గౌడ్ నివాసంలో గ్రహణకాల ఆచారాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. గ్రహణ సమయాన్ని పురస్కరించుకొని, ఇంట్లో రోకల్ని నిలబెట్టి పూర్వీకుల సంప్రదాయాన్ని కొనసాగించారు. కుటుంబ సభ్యులు పెద్దల సూచనల మేరకు శాస్త్రోక్తంగా ప్రార్థనలు నిర్వహించి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ విశేష కార్యక్రమాన్ని వీక్షించేందుకు గ్రామస్థులు, ఇరుగు,పొరుగువారు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలిపారు. ఆధునిక కాలంలో కూడా పాత సంస్కృతి, ఆచారాలను కాపాడుతూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నారని గ్రామ పెద్దలు కొనియాడారు. సారా భారతమ్మ లింగం గౌడ్ కు ఈ కార్యక్రమం ద్వారా హత్నూర,సిరిపురం గ్రామంలో మంచి ఆదరణ పొందడంతో పాటు, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే ఉదాహరణగా నిలిచిందని గ్రామస్తులు కొనియాడారు.



# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు

**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చ్ 03:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు మంగళ వారం హోలీ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. 1993 పదవ తరగతి సంవత్సరం బ్యాచికి చెందిన వీరు ప్రతి ఏటా హోలీ పండుగ సందర్భంగా కలుసుకొని హోలీ వేడుకలు జరుపుకుంటారు. అదేవిధంగా ఈ రోజు హోలీ సందర్భంగా పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించి,ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటూ రంగుల పండుగ ను రంగులమయం చేసారు. ఏడాదికొక సారి కలుసుకొని చేసుకొనే పండుగ హోలీ పండుగ ఈ నేపథ్యంలో అవధులు లేని ఆనందం , పట్ట పగ్గాలు లేని ప్రేమానురాగాలు ,అంతకు మించి తామే ఒక ప్రమపంచంగా ,కేరింతల మధ్య హోలీని అంగ రంగ వైభవంగా సంతోషంగా జరుపుకున్నారు. ఈహోలీ సంబరాలలో మునిగి తమ మిత్రులతో



ఆనందంగా గడిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ హోలీ పండుగ ప్రతి ఒక్కరి ఇంటా వారి వారి జీవితాలను రంగులమయం చేసేవిధంగా ఉండాలని అందరూ సంతోషంగా ఆయురారోగ్యాలతో , అష్టైశ్వ ర్యాలతో చల్లగా ఉండేలాగా చూడాలని కోరారు. వి. శంకర్,లక్ష్మణ్,వినోద్,విష్ణు, లింగం,ప్రవీణ్,అమరేందర్,బిక్షపతి, రవీందర్ రెడ్డి,ఆవంచ రవీందర్ రెడ్డి,గుర్రం రాజు,బోర్పట్ల శంకర్,వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.



## మార్కండేయనగర్‌లో కాముని దహనం

**గండిపేట(క్రైం మిర్రర్):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కం డేయనగర్ కాలనీలో కాముని దహన కార్యక్రమాన్ని సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగను పురస్కరించుకోని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులంతా పాల్గొని పూజలు చేసి కామదహనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్‌కుమార్, శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, గద్దె యాదగిరి, భూసం రమేష్, ముశం నరేష్, అవారి పరమేష్, భాసకృష్ణా, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్‌కుమార్, భూసం భానుచందర్, మల్లేష్, కాలనీ వాసులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## కాసాలలో ఘనంగా హోలీ సంబరాలు..

**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 03:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో సర్పంచి కోటంల వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళ వారం హోలీ పండుగ ను ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలోని పెద్దలు, యువకులు, పిల్లలు అందరూ కలిసి హోలీ పండుగ ను సంతోషంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సోదరా భావాన్ని (ఐక్యతను) చాటారు. అనంతరం సర్పంచి కోటంల వెంకటేష్ మాట్లాడుతూ ఈ హోలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషం ఆనందం తో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండే లాగ చూడాలని కోరారు. హోలీ పండుగ సంబరాలలో గ్రామ పెద్దలు ఆందోలు గంగయ్య, 12 వ వార్డు సభ్యులు సందీప్ రెడ్డి, బక్క రవి,లక్ష్మీ కాంత్ రెడ్డి, ఆందోలు అమదయ్య,మహేందర్ రావు,సురేష్,ప్రభాకర్,రమేష్,నరసింహ రెడ్డి గంపల హన్మంతు,గ్రామ యువకులు కోర ప్రభు కృష్ణ,సుధీర్,నాగేష్,లింగేశ్వర, నిఖిల్,సుభాష్,బాబు రావు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ నీలకంఠ రామస్వామి రథోత్సవం

**మర్రిగూడ మార్చ్ 3 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండలం శివన్న గూడ(చర్లగూడ) శ్రీ నీలకంఠ రామ స్వామి రథోత్సవంను మంగళవారం రోజు ఆలయ కమిటీ చైర్మన్ శిరిప్రగడ ఆనందరావు, శివన్నగూడ గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామి వారి రథోత్సవాన్ని పురోహితుల సమక్షంలో వేద మంత్రాలు చదువుతూ ఘనంగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా శివన్నగూడ గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి భక్తుల కోసం అన్నప్రసాదం(పులిహోర )కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారి జయరామయ్య ముఖ్యఅతిథిగా హాజరై బ్రహ్మోత్సవాలను తిలకించి స్వామివారి ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సిరి ప్రగడ వినోద రావు,రవీందర్రావు, రాజేందర్ రావు, మహేందర్ రావు, రాహుల్, శ్రీధర్ రావు, సుధీర్ రావు, గోపాల్,మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాల్ మార్కెట్ ఉపాధ్యక్షులు నక్క శ్రీనివాస్,మాజీ



జెడ్పిటిసి యాదయ్య,ఉప సర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య,ఆలయ కమిటీ సభ్యులు చిట్యాల యాదగిరి రెడ్డి,నున్నగోపుల పెద్దులు, మంచికంటి శ్రీకాంత్, మాదగోని సత్తయ్య,ఐతగోని ఆంజనేయులు, లపంగి యాదమ్మ,బిఆర్ఎస్ నాయకులు మాదగోని హరికృష్ణ గౌడ్,కాంగ్రెస్ నాయకులు మాదగోని శ్రీనివాస్,ఊరిపక్క మహేందర్,ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫతేనగర్ శివాలయంలో అట్టుకల్ పొంగాలా మహోత్సవం వేడుకలు

## పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు కంచి మహేందర్

**బాలానగర్, మార్చి 03 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోగల శివాలయంలో అట్టుకల్ పొంగాలా మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. కేరళకు చెందిన ఈ పవిత్ర ఉత్సవం అట్టుకల్ పొంగాలాగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. మహిళల అత్యధిక సమూహంగా నిర్వహించబడే ఈ వేడుకకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్లో స్థానం లభించడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక మహిళా భక్తులు సంప్రదాయరీతిలో పొంగాల వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి ఉత్సవంలో పాల్గొని



సాంప్రదాయ సంస్కృతిని కాపాడుకోవాలని సూచించారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రన్, కార్యదర్శి జైన్, రేజీ తదితర కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.



# విద్య ఉజ్వల భవిష్యత్తును ప్రసాదిస్తుంది

- వార్షికోత్సవాలు విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయి
- విశాల భారతి పాఠశాల 35వ వార్షికోత్సవ వేడుకలు
- కరెస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి
- శాస్త్రవేత్తలు కే నరేష్ కుమార్,టి.విక్రమ్
- బాసర ట్రిబుల్ ఐటీ హెచ్ ఓడి డాక్టర్ కె మహేష్ కుమార్,
- హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ శశికాంత్










**చౌటుప్పల్,మార్చి03, ప్రభాత సూర్య:** విద్య ఉజ్వల భవిష్యత్తును ప్రసాదిస్తున్నదని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని విశాల భారతి పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి అన్నారు.సోమవారం సాయంత్రం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విశాల భారతి పాఠశాలలో 35వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ కె నరేష్ కుమార్, డి ఆర్ డి ఓ సైంటిస్ట్ టీ విక్రమ్, బాసర ట్రిబుల్ ఐటీ హెచ్ఓడి డాక్టర్ కే మహేష్ కుమార్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ శశికాంత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక,నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. వివిధ అంశాలపై రూపొందించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, అతిథులు హర్షాతిరేకాలతో అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ కే నరేష్ కుమార్, డి ఆర్డిఓ సైంటిస్ట్ టీ విక్రమ్, బాసర ట్రిబుల్ ఐటీ హెచ్వోడి డాక్టర్ కె మహేష్ కుమార్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ శశికాంత్ లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్య ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధమని, మనిషి వికాసానికి,నడవడికకి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని అందుకు పేదరికం అడ్డు రాదని, ఆత్మవిశ్వాసంతో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. పాఠశాల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు వారి సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఏడాది పాఠశాలలో నిర్వహించే వార్షికోత్సవం బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం తొలుగుతుందన్నారు. చదువుతోపాటు ఆటపాటలు కూడా చాలా అవసరమని తెలిపారు. విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని ఇది ఇక్కడితో ఆగిపోకుండా చూడాలని సూచించారు. అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు కందుల మల్లారెడ్డి, కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ... వార్షికోత్సవాలు వంటి వేదికను విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీసే అవకాశమని తెలిపారు.పాఠశాల ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఎంతోమందిని ఉన్నత స్థానానికి చేర్చిన ఘనత విశాలభారతి పాఠశాలకి దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాల భారతి హై స్కూల్ వ్యవస్థాపకులు కందుల మల్లారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శాంతి అహింసా బుద్ధుని మార్గం నేడు అనుసరనీయం : ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ , మార్చి 3:-(ప్రభాత సూర్య): శాంతి అహింస బుద్ధుని మార్గం నేడు ఆదర్శనీయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం రాత్రి అంబేద్కరిస్టులు, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక కళభారతి మినీ ఆడిటోరియంలో బుద్ధునితో నా ప్రయాణం నాటకంను బుద్ధుని, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాల ముందు జ్యోతి వెలిగించి ప్రారంబించి ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచంలో ద్వేషం, హింస ప్రవృత్తి పెరిగిందని వాటిని నివారించేందుకు బుద్ధుని బోధనలు మార్గనిర్దేశం చేస్తాయని, అంతటా శాంతి లోపించిందని అయన మార్గం నేడు అనుసరనియమన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ జె. రాజు, డాక్టర్ ముప్పా రామారావు, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ప్రశాంగించారు. నాయకులు చిలుకూరు బాలకృష్ణ, గుడిపాటి నవీన్ కళాకారుడు ప్రతాప్, కస్తూరి ప్రభాకర్, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

### డ్యాన్సులతో అలరించిన కర్నాటి రమేష్, బండారు కుశలయ్య

**మిర్యాలగూడ మార్చి 3:-( ప్రభాత సూర్య):** హోలీ వేడుకలు పురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను రైస్ మిల్లర్స్ అందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. రంగురంగులను చల్లుకుని అంగరంగ వైభవంగా హోలీ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కర్నాటి రమేష్, డాక్టరు బండారు కుశలయ్యల ఆటపాటలతో డ్యాన్సులతో అలరించారు. హోలీ పండుగ సంబరాలలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోళ్ళ రామ్ శేఖర్, సెక్రటరీ వెంకటరమణ చౌదరి బాబి, జాయింట్ సెక్రెటరీ పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందే రాము, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రేపాల మధుసూదన్, మాజీ అధ్యక్షులు మంచుకొండ వెంకటేశ్వర్లు, రేపాల అంతయ్య, రైస్ మిల్లర్స్ హోలీ వేడుకలలో పాల్గొన్నారు.



## హోలీ పండుగను పురస్కరించుకొని రంగులు పంపిణీ చేసిన కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్, మార్చి 03 (ప్రభాత సూర్య):** హోలీ పండుగ పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ బి.ఆర్.ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ మంగళవారం మగ్దుంనగర్ లోని కార్యాలయం వద్ద స్థానిక పిల్లలకు ఉచితంగా రంగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జై హింద్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా హోలీ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. విషపూరితమైన రసాయనాలను వాడకుండా సాధారణ రంగులను మాత్రమే చల్లుకొని ఆరోగ్యకరంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి శేషారెడ్డి, రాయి విగ్నేష్ఓ సాయిలు యాదవ్, సునీల్ రెడ్డి, మైలారం రాజు, కొలుకుల కార్తీక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చౌటుప్పల్లో అంబరానంటిన హోలీ సంబరాలు



**చౌటుప్పల్,మార్చి 03, ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పురపాలక, మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం హోలీ ఉత్సవాలలో భాగంగా వాడవాడలా చిన్న,పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పర్వదినంతో వీధులన్నీ రంగుల మయంగా మారి సందడి వాతావరణం నెలకొన్నది. నాయకులు, ఉద్యోగులు రంగులు చల్లుకొని జీవితం రంగుల మాయం కావాలని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువత డిజే పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కేరింతలు కోడుతూ వేడుకలు చేసుకున్నారు. రంగుల కేళి హోలీ వేడుకల్లో చిన్నారులు హ్యాపీ హోలీ అంటూ కేరింతలు కొడుతూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బేటీ బచ్చావో బేటి పడావో కార్యక్రమంలో బాల్య వివాహాలపై వ్యాసరచన



**మిర్యాలగూడ, మార్చి 3:-( ప్రభాత సూర్య) :** ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇస్లాంపుర జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియంలో సిడిపిఓ రేఖల మమత ఆదేశాలతో బేటీ బచ్చావో బేటి పడావో (బీబిబిపీ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా బాల్య వివాహలపై పిల్లలకు వ్యాసరచన పోటీ నిర్వహించారు పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులు అందజేశారు కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ ఆడపిల్లలకు 18సంవత్సరాలు, మగపిల్లలకు 21వ సంవత్సరాల వయస్సు పూర్తయ్యేంత వరకు వివాహలు చేయరాదాని అలా బాల్యవివాహాలకు పాల్పడిన వారు చట్టపర శిక్షలకు అర్హులవుతారని ఆడపిల్లల్ని కాపాడుకోవడం అందరి బాధ్యత, ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయన్నారు. ఆడపిల్లలు వద్దనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయాలన్నారు. అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్, 1098, 100 లకు కాల్ చేసి తెలియపరచాలని గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ఆడపిల్లల చదువు గురించి ఆడపిల్లల భద్రత గురించి అక్రమ దత్తత గురించి డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలని, బాల్య వివాహాలు చేసుకోకూడదని అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరికీ ఉందన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కె.నాగమణి,జడ్పిహెచ్ఎస్ ఉర్దూ మీడియం అదనపు ఇంచార్జి హెచ్ఎం.రాభియా, స్కూల్ స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ పి.కవిత ఎండీ.రషీదాబేగం స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.





## గంగిడి మనోహర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బుడ్డ సురేష్

**చౌటుప్పల్, మార్చి 03, ప్రభాత సూర్య :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డిని మంగళవారం చౌటుప్పల మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్, బూత్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హోలీ పండుగను పురస్కరించుకొని మనోహర్ రెడ్డి కి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితాల్లో హోలీ కొత్త కాంతులను ఇస్తూ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరారు. కౌన్సిలర్ గా విజయం సాధించిన బుడ్డ సురేష్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చాగచంద్రశేఖర్ రెడ్డి, పోలింగ్ బూత్ అధ్యక్షులు కాసోజు కనుక చారి, మున్సిపల్ శాఖ ఉపాధ్యక్షులు రమాకాంత్ గౌడ్, కంచర్ల వెంకట్ రెడ్డి, పస్తం వెంకటేశా, కాసోజు గోపి తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాక నిర్మించబోతున్న బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే...





**ఆలేరు మార్చి 3 ప్రభాత సూర్య.:** ఆలేరు మండలం కొలనుపాక గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించబోతున్న బ్రిడ్జి, అలాగే రాజపేట మండలం కాల్వపల్లి గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను ప్రత్యక్షంగా సందర్శించి పురోగతిని తెలుసుకున్నారు. కాల్వ ద్వారా వచ్చే సాగునీటిని కింది ప్రాంతాల పొలాలకు సమర్థవంతంగా మళ్లించే విధంగా సాంకేతిక చర్యలు చేపట్టాలని గుత్తేదారుకు స్పష్టమైన సూచనలు చేశారు. నీటి ప్రవాహం అడ్డంకులు లేకుండా, రైతులకు ఇబ్బందులు లేకుండా పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో సాగునీరు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య తెలిపారు.

## కానుగు బాలరాజు గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్లు

యాదగిరిగుట్ట మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ జూకంటి సంపత్, పస్తం ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు లోకేశ్, సిద్దులు తదితరులు పాల్గొని బాలరాజు గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతం, ప్రజాసేవ దిశగా కట్టుబడి పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.



# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడి, సుప్రీంలీడర్ ఖమైనేని హత్యకు ప్రజాసంఘాల నిరసన

**మిర్యాలగూడ ,మార్చి 3:-( ప్రభాత సూర్య):** ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా సామ్రాజ్యవాదులు దాడి చేసి ఇరాన్ సుప్రీం లీడర్ ఖమైనేనిని హత్య చేయటాన్ని నిరసిస్తూ ఎన్ఎస్పి క్యాంపులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం సాయంత్రం ప్రజాసంఘాల బాధ్యులు కార్యక్రమం నిర్వహించారు. ఇరానులో అణు ఆయుధాలు ఉన్నాయనే నెపంతో 550 పైగా ఇరాన్ ప్రజలను హత్య చేయటం ప్రపంచం ఖండించాలని కోరారు. ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ను కూడ ఇరాక్ లో ప్రమాదకర రసాయనక ఆయుధాలున్నాయని ఆరోపిస్తూ ఉరిశిక్ష విధించారు.వెనిజులా అధ్యక్షుడు రాబర్ట్ మధురోను అతని సహచరిని కూడా అర్ధరాత్రి అధ్యక్ష భవనంపై దాడి చేసి కిడ్నాప్ చేసి అమెరికాలో నిర్బంధించటం అమెరికా దుర్మార్గానికి పరాకాష్ట అని అన్నారు.అమెరికా, ఇజ్రాయిల్, చేస్తున్న అధర్మయుద్ధం వల్ల ప్రపంచానికి మూడవ ప్రపంచ యుద్ధం వచ్చే అవకాశం ఉన్నదన్నారు. ఇరాన్ లో ఉన్న చమురు నిల్వలను అక్రమంగా చోరీ చేయటానికి మాత్రమే అమెరికా ఇరాన్ పై దాడి చేస్తున్నదని అభిప్రాయపడ్డారు. భారత ప్రభుత్వం అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ పై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపవలసిందిగా కోరాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలో ఉన్న ప్రజాస్వామ్యవాదులు అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న అధర్మ యుద్ధాన్ని




ఆపవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ భీసం రామయ్య, యుటిఎఫ్ రిటైర్డ్ నాయకులు పి.సత్యనారాయణ రావు, రమణారెడ్డి, డిటిఎఫ్ నాయకులు బిక్షమయ్య, సామాజిక కార్యకర్త కిరణ్మయి, ఉదయకుమారి. అమృతయ్య, ఎండి. ఖుర్బన్ అలీ, మహమూద్ అలీ, గులాం అహ్మద్ పాషా పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయండి

### కలెక్టర్లకు మంత్రి పొంగులేటి హితవు

**హైదరాబాద్, ప్రభాత సూర్య):** ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఈ



పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమం , అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ప్రజాపాలనలో 'ప్రజలే కేంద్రంగా' పాలన సాగాలని మంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటూనే, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి. అధికార యంత్రాంగం అంతా ఒక టీమ్‌లా కలిసి పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.

## వేట్లపాలెం ఘటనలో 24కు చేరిన మృతుల సంఖ్య

### చికిత్స పొందుతూ లోవరాజు మృతి

### ఘటనపై విచారణ కమిటీ వేసిన ప్రభుత్వం

**కాకినాడ, ప్రభాత సూర్య):** వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి 24 మంది మరణించారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. మున్సిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్, ఈగల్ ఐజీ రవికృష్ణ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ప్రమాద ఘటనకు బాధ్యులను గుర్తించాలని జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. నెల రోజుల్లో నివేదిక అందజేయాలని కమిటీని ఆదేశించింది.కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో టపాసులు తయారు చేస్తుండగా ఆదివారం పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ మంటల్లో చిక్కుకుని 23 మంది కార్మికులు సజీవదహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ పేలుడుధాటికి మృతదేహాలు.. స్థానిక పంట పొలాల్లోకి ఎగిరిపడ్డాయి. రో వైపు ఈ పేలుడులో తీవ్రంగా గాయపడిన లోవరాజు అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య 24కి చేరింది. ఈ ఘటనలో గాయపడిన పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదం జరిగిన సమయంలో టపాసుల కేంద్రంలో 70 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మరణించిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించింది. అలాగే గాయపడిన వారికి సైతం నగదును పరిహారంగా అందజేయనున్నట్లు వెల్లడించింది.

## అమెరికాలో భారత యువతి హత్య

### ఇరాన్ ఉగ్ర కుట్రపై పోలీసుల ఆరా

**న్యూయార్క్, ప్రభాత సూర్య):** ఆస్టిన్‌లో (టెక్సాస్) ఆదివారం జరిగిన కాల్పుల ఘటనలో భారతీయ యువతి సహా ముగ్గురు మరణించడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ కాల్పుల ఘటన వెనుక ఇరాన్ ఉగ్ర కుట్ర ఉందా అన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. వెస్ట్ సిక్స్త్ వీధిలో బ్యూఫోర్డ్ బార్న్ వద్ద ఈ ఘటన జరిగింది. నిందితుడు విచక్షణా రహితంగా కాల్పులకు దిగడంతో ముగ్గురు మరణించగా 14 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఇక నిందితుడు కూడా పోలీసులు కాల్పుల్లో మరణించాడు. దీంతో, మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. కాల్పులకు బలైన భారతీయ యువతిని సవిత షన్ముఖ సుందరంగా పోలీసులు గుర్తించారు. ఆమె యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో చదువుకునే వారు. మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, ఎకనమిక్స్‌లో డ్యూయెల్ డిగ్రీతో ఆమె చదువు మే నెలలో పూర్తి కావాల్సి ఉంది. ఇంతలోనే ఆమె కన్నుమూశారు. సవిత మృతిపై యూనివర్సిటీ వర్గాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. తమ యూనివర్సిటీలోని సూపర్ స్టార్ స్టూడెంట్స్‌లో ఆమె కూడా ఒకరని అక్కడి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఒకరు తెలిపారు. చదువు పూర్తయ్యాక ఆమె ఒక ప్రముఖ సంస్థలో చేరాల్సి ఉండగా ఈ ఘోరం జరిగిందని విచారం వ్యక్తం చేశారు.

## బహ్రాయిన్‌లో చిక్కుకున్న తెలుగువారు

### వారిని రప్పించాలంటూ కేంద్రమంత్రి రామ్మోహన్‌కు వినతి లేఖ రాసిన విజయనగరం ఎంపి కలిశెట్టి

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య):** పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ వాతావరణం కారణంగా బహ్రెయిన్ విమానాశ్రయంలో చిక్కుకుపోయిన 65 మంది తెలుగువారిని స్వదేశానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు.. పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడిని కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం కేంద్రమంత్రికి లేఖ రాశారు. అక్కడ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 39 మంది, తెలంగాణకు చెందిన 26 మంది చిక్కుకుపోయారంటూ వారి పేర్లు, పాస్‌పోర్టు వివరాలు, ఫోన్ నంబర్లను కేంద్రమంత్రికి పంపిన లేఖతో జతచేశారు. బాధితుల్లో వర్కర్లు, విద్యార్థులు, పర్యటకులు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా విమానాల రాకపోకలు నిలిచిపోయి వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని కోరారు.

## నెల్లూరులో క్రికెట్ బెట్టింగ్ ముఠా

### ఇద్దరు బుకీలను అరెస్ట్ చేసిన పోలీసులు

**నెల్లూరు, ప్రభాత సూర్య):** అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ రాకెట్‌ను నెల్లూరు సిటీ పోలీసులు ఛేదించారు. ఆర్777 అనే క్రికెట్ బెట్టింగ్ యాప్ నిర్వాహకులను అరెస్టు చేశారు. ఇద్దరు బుకీలు మహేశ్‌బాబు, హరికృష్ణను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు బుకీలు మహేశ్‌కుమార్, మణికుమార్ గురించి గాలిస్తున్నట్లు చెప్పారు. నిందితుల నుంచి 4 ఫోన్లు, ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. మాయమాటలు చెప్పి రూ.53 లక్షలు పెట్టుబడి పెట్టించి మోసం చేసినట్లు ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టిన నెల్లూరు సిటీ పోలీసులు.. నిందితుల బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.1.64 కోట్ల నగదును సీజ్ చేశారు. గతంలో పొడపాటి మహేశ్‌బాబు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేశాడు. సులభంగా డబ్బులు సంపాదించాలన్న ఆశతో.. బెట్టింగ్ యాప్‌ను ఎంచుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. శ్రీలంక, దుబాయ్ తిరిగి బెట్టింగ్ యాప్ నిర్వహణపై మహేశ్ శిక్షణ పొందినట్లు తెలిపారు. ఆర్777 యాప్‌ను 30శాతం షేర్ వచ్చేలా దుబాయ్ నుంచి తీసుకున్నాడు. మణి, వేణు, మహేశ్‌కుమార్‌కు 15 శాతం షేర్ ఇస్తూ వారితో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించాడు.



# మళ్లీ తెరపైకి సెంటిమెంట్

**తెలంగాణ రాజకీయాలు మరోసారి సెంటిమెంట్ చుట్టూ తిరుగుతున్నాయి. దశాబ్ద కాలం పాటు రాష్ట్రాన్ని పాలించిన భారత్ రాష్ట్ర సమితి, ప్రస్తుతం అధికారాన్ని కోల్పోయిన తర్వాత మళ్లీ పాత అస్త్రాన్నే నమ్ముకుందా? అంటే అవుననే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా మాజీ మంత్రి, ప్రస్తుత కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. కేసీఆర్ సెంటిమెంట్ రాజకీయాలపై ఆయన చేసిన విమర్శలు ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారాయి.కడియం శ్రీహరి ప్రధానంగా కేసీఆర్ సెంటిమెంట్ వైఖరిని తప్పుపట్టారు. తెలంగాణ సెంటిమెంట్ అనేది కేసీఆర్ సొత్తు కాదని స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో సెంటిమెంట్ ప్రజల ఆకాంక్ష అని, కానీ ఇప్పుడు అది కేవలం రాజకీయ మనుగడ కోసం వాడుకుంటున్న సాధనంగా మారిందని ఆయన ఆరోపించారు.**

పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు లేని సెంటిమెంట్, ఓడిపోయిన వెంటనే కేసీఆర్‌కు గుర్తుకు రావడం ప్రజలను మభ్యపెట్టడమేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కంటే భావోద్వేగాల ద్వారానే పబ్బం గడుపుకోవాలని చూడటం సరికాదనేది శ్రీహరి వాదన. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని, ప్రతిసారీ సెంటిమెంట్ పేరుతో ఓట్లు అడగడం చెల్లదని ఆయన హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో 'తెలంగాణ ఆత్మగౌరవం' అనే అంశం బీఆర్ఎస్‌కు శ్రీరామరక్షగా నిలిచింది. అయితే, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ 'మార్పు' నినాదంతో అధికారంలోకి రావడంతో, బీఆర్ఎస్ తన పట్టును కోల్పోయింది. అయితే అసెంబ్లీ ఎన్నికలైనా, పార్లమెంటు ఎన్నికలైనా, చివరకు స్థానిక సంస్థల ఎన్నికలైనా కేసీఆర్ మళ్ళీ "తెలంగాణకు అన్యాయం జరుగుతోంది" లేదా "ఆంధ్ర పెత్తనం పెరుగుతోంది" అనే భావజాలాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని కడియం శ్రీహరి తప్పుబడుతున్నారువరుస ఓటములతో నిరాశలో ఉన్న పార్టీ శ్రేణులను ఏకం చేయడానికి బీఆర్ఎస్ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోంది. తమ ప్రభుత్వ వైఫల్యాల నుంచి పక్కదారి మళ్ళించే వ్యూహం కూడా ఇందులో దాగి ఉంది. అధికార కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపే క్రమంలో సెంటిమెంట్‌ను జోడించి ప్రజల్లోకి వెళ్లడం ద్వారా లబ్ది పొందాలనేది వ్యూహంగా కనిపిస్తోంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా 'ప్రాంతీయ పార్టీయే రక్షణ' అనే భావనను బలోపేతం చేయడం ముఖ్య ఉద్దేశం.కడియం శ్రీహరి ఒకప్పుడు బీఆర్ఎస్‌లో కీలక నేతగా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన చేసిన విమర్శలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన ఆయుధంగా మారాయి. కడియం వంటి సీనియర్ దళిత నాయకుడు కేసీఆర్‌ను వ్యతిరేకించడం వల్ల, గతంలో బీఆర్ఎస్ వైపు ఉన్న సామాజిక వర్గాల్లో పునరాలోచన మొదలయ్యే అవకాశం ఉంది. కేసీఆర్ మాటలకు మునుపటి పదును లేదని, ఆయన మాటల్లో నిజాయితీ లేదని ప్రజలకు వివరించడంలో కడియం సఫలమవుతున్నారు.తెలంగాణ రాజకీయాల్లో సెంటిమెంట్ అనేది ఎప్పుడూ ఒక పదునైన కత్తి లాంటిది. అయితే, అభివృద్ధి, నిరుద్యోగం, సంక్షేమం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వస్తున్న ప్రస్తుత తరుణంలో, కేవలం సెంటిమెంట్‌తోనే గట్టెక్కడం బీఆర్ఎస్‌కు సవాలుతో కూడుకున్న పని. కడియం శ్రీహరి చేసిన ఘాటు విమర్శలు, కేసీఆర్ భవిష్యత్తు రాజకీయ వ్యూహాలను ఏ మేరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. ప్రజలు ఇప్పుడు 'భావోద్వేగాల' కంటే 'ఫలితాల'కే ప్రాధాన్యత ఇస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**పోలవరం సహా అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదు. పోలవరం పన్నెండేళ్లుగా నానుతోంది. నాలుగైదే ళ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు. ఏయేటి కాయేదు నిర్మాణ ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. రాయలసీమతో సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటి గురించి పట్టించుకోకుండా కొత్తగా నల్లమలసాగర్ పేరుతో చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం వెనక పెద్ద వ్యూహం ఉండివుంటుంది.**

పెండింగ్ ప్రాజెక్టుల్ని పూర్తి చేయడం అవసరం. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ꠰రాష్ట్రంలో నీటి వినియోగానికి సంబంధించి కొత్త పాలసీ తీసుకువస్తున్నట్టు కథనాలొచ్చాయి. ప్రస్తుతం విద్యుత్ రంగంలో అమల్లో ఉన్న రెగ్యులేటరీ కమిషన్‌లా నీటి వినియోగానికి కూడా ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వచ్చింది. గతంలోనే రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయని, వీటన్నిటిలో 1,300 టిఎంసిలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలమనీ, ఈ ఏడాది 862 టిఎంసిల నీళ్లు మన జలాశయాల్లో నిల్వ ఉన్నాయని వాస్తవాలు వివరించారు. వరిసాగు తగ్గించి ఎక్కువ మంది రైతులు ఉద్యాన పంటలు, తృణ ధాన్యాల వైపు దృష్టి సారించాలనడం



# పక్కా నీటి ప్రణాళికలే మేలు !

తెలంగాణలో కూడా కాళేశ్వరంను తిడుతూ రెండేళ్లుగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో గెలవడంతో తమకు ప్రజల మద్దతు ఉందని చెప్పుకోవడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చలేరు. ఇక్కడా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటిని పూర్తి చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సంకల్పం ప్రకటించాలి. అంతే తప్ప ఎంతసేపు ఎన్నికలు, ఫలితాలు వంటివాటితో పొంగిపోరాదు. నీటిని వాడుకోవడం ఎలా అన్న దానిపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కసరత్తు చేయాలి. వ్యవసాయరంగంలో విప్లవం సాధించా లంటే నీటి యాజమాన్యం కూడా ముఖ్యం. ఇకపోతే రెండేళ్ల యినా చేయాల్సిన పనులు చేయకుండా ఎంతసేపు జగన్‌ను ఆడిపోసుకోవడంతోనే కలం గడిపేస్తున్నారు. అలాగే 2027 జూన్ కంటే ముందే పోలవరం జాతికి అంకితం చేస్తామన్నది తొలి కార్యాచరణ కావాలి. ఆ ప్రాజెక్టు పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతా మని, పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్‌కు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రాధాన్యత ఇవ్వకుండా లేని ప్రాజెక్టుతో వివదాలు సృష్టించడం, కేంద్రంపై ఒత్తిడి తేవడం వంటివన్నీ అనవసర విన్యాసాలు తప్ప మరోటికాదు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్యతో ముందుకు సాగాల్సిన అసవరం ఉంది. ఒకప్పుడు తాను ఉమ్మడి ఎపికి సిఎంగా చేశానని గుర్తించి చంద్రబాబు నడవాల్సి ఉంది. అంతేగాక వివాదాస్పదంగావున్న నల్లమల సాగర్ మాట ఇప్పుడు చెప్పడం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత, సౌభ్రాతృత్వానికి ఇబ్బందులు తెచ్చుకోవడమే అవుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో సత్వర ఫలితాలి చ్చే ప్రపంచబ్యాంకు సాగు నీటికి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం, అందులో భాగంగా సాగునీటి మీటర్ల ఏర్పాటుకు ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విఫలయత్నం చేసిన విషయాలు ప్రజల స్మృతి పథం నుండి ఇంకా తొలగిపోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేయడం అన్నదాతలతో సర్కారు కయ్యం తెచ్చుకోవడమే అవుతుంది. నీటి సరఫరాకు చేస్తున్న ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల నుండి వసూలు చేసే పన్నులు ఉండేలా చూడటం కూడా పాలసీలో భాగమంటు న్నారు. యూజర్ ఛార్జీలు వసూలు చేయకపోతే భవిష్యత్ నిర్వహణ కష్టం అవుతుందని తొలుత పరిశ్రమల తో ప్రారంభించి, ఆ తరువాత అందరికీ దీనిని విస్తరించే అవకాశం ఉందని సమాచారం. అంతకన్నా ముఖ్యం గా నీటి వినియోగ ప్రాధాన్యతల్లోనూ సర్కారు మార్పులు చేయబోతున్నదని వస్తున్న వార్తలు ఆందోళన కరం. ప్రతి ఎకరాకు సాగునీరందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని అమరావతిలో నిర్వహించిన నీరు-ప్రగతి, జలహారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు సూచించడం మంచిదే! అలాగే ఈ ఏడాది నుంచి ఖరీఫ్ సాగును ముందస్తుగా ప్రారంభించాలని తుపానుల వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులను సన్నద్ధం చేయాలని, కాల్వలకు మే 15 కల్లా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం స్వాగతించదగినది. 'వర్షపు

నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలని, పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి?' అని చెప్పడం బాగానే వుంది. పంటల సరళిని ఏకపక్షంగా మార్చడం మంచిదే అయినా భూములు, నీటి అనుకూలత వంటి విషయలను రైతులతో చర్చిస్తే మంచిది. పంటల సరళిలో మార్పు ఎంతో ప్రణాళికాబద్ధంగా జరగాలే తప్ప హడావుడిగా చేయరాదు. ఆయా పంటల సాగుకు భూసార అనుకూలతలు, నీటిపారుదల సౌకర్యాల లభ్యత లేదా కొరత, పంటల ఉత్పత్తుల వినియోగం, నిల్వ అవకాశాలు, మార్కెట్ పరిస్థితులు వగైరా అనేక అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశాకనే నిర్ధారించుకొని, అవసరమైన ప్రోత్సాహకాలిచ్చి అన్నదాత లను అటువైపు మళ్లించవలసి వుంటుంది. కానీ ఆ తరహా ఆలోచనలు, తగిన సన్నాహాలు చేయకుండా ఇటువంటి సలహాలివ్వడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. ఇప్పటికే ప్రభుత్వం పంటలకంటే పరిశ్రమలకు, జెన్‌కో అధ్వర్యంలోని జల విద్యుత్ కన్నా కార్పొరేట్లు తెస్తున్న పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులకూ మొగ్గు చూపుతున్న వైనం ద్యోతకమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చే జల విధానం పై ఎవరికైనా సందేహాలు కలగడం సహజం. ఏదిఏమైనా అంతర్జాతీయ జల సూత్రాల ప్రకారం ప్రజలకు తాగు నీరు, పంటలకు సాగు నీరు, జల విద్యుత్, ఆ తరువాతనే పరిశ్రమలు, ఇతర అవసరాలనే ప్రాధాన్యత క్రమానికి లోబడి ప్రభుత్వం వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఉన్ననీటి వనరులను వాడుకోవడం, అసవరమైన పంటలను పండించడం, రైతులకు లాభాలు చేకూర్చడం అన్నది ఓ ప్రణాళికా బద్దంగా సాగాల్సిన విషయం. ఇందకు ప్రణాళికలు రచించి ముందుకు సాగితే మంచిది. అది వ్యవసాయపరంగా విప్లవాత్మకంగా మారుతుందనడంలో సందేహం లేదు.

**హైదరాబాద్‌లో ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్న ఓపెన్ ప్లాట్లకు నిర్వహించిన వేలంలో భారీ ధర పలికాయి. 14 ప్లాట్లను వేలం వేయగా.. ఏకంగా రూ.14.75 కోట్ల ఆదాయం సమకూరింది. చదరపు గజానికి కనీస ధర రూ.32 వేలు నిర్వహించగా.. గరిష్ఠంగా రూ.51 వేలకు విక్రయం అయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక మరో విడత వేలం ఈనెల 23న నిర్వహించనున్నారు.**



# హైదరాబాద్‌లో హాట్ కేకుల్లా ప్లాట్లు..

శరవేగంగా డెవలప్ అవుతున్న హైదరాబాద్ మహా నగరంలో ఖాళీ ప్లాట్లు దొరకడమే గగనం అయిపోయింది. ప్లాట్లు కొనాలంటే నగర శివార్లకు వెళ్లాల్సిందే. అది కూడా భారీగా ధరలు పెట్టాల్సిందే. ఇక నగరం నడిబొడ్డున ప్లాట్లు కొనాలంటే కోట్ల రూపాయలు కుమ్మరించాల్సిందే. ఇక అప్పుడప్పుడూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వేలంలో స్థలాలు అత్యధిక పలికి రికార్డుల్లోకి ఎక్కిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్న ఖాళీ ప్లాట్లకు నోటిఫికేషన్ విడుదల చేసి.. తాజాగా వేలం నిర్వహించగా.. కళ్లు చెదిరే ఆదాయం వచ్చింది.హైదరాబాద్ నగర శివారు అయిన రాజేంద్ర నగర్ మండలంలో ఓపెన్ ప్లాట్లకు వేలం నిర్వహించారు. లక్ష్మీగూడలోని హౌసింగ్ బోర్డు ప్లాట్లను అమ్మకానికి పెట్టగా.. భారీ ఎత్తున స్పందన వచ్చినట్లు బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతమ్ తాజాగా విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. అక్కడ ఉన్న 14 ప్లాట్లను తాజాగా బహిరంగ వేలం జరిపారు. ఈ ప్లాట్ల విక్రయించడానికి సంబంధించి ఈనెల 2వ తేదీన హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ రిలీజ్ చేసింది.బహిరంగ వేలం పాట నిర్వహించగా.. అందులో 49 మంది కొనుగోలుదారులు హాజరయ్యారు. మొదట ఈ భూములకు చదరపు గజానికి రూ.32 వేలను కనీస ధరగా హౌసింగ్ బోర్డు నిర్ణయించింది. ఇక వేలంలో అనూహ్యంగా చదరపు గజం ధర గరిష్టంగా రూ.51 వేలు పలికి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ క్రమంలోనే ఏకంగా 14 ప్లాట్ల హాట్ కేకుల్లా విక్రయం అయ్యాయి.ఈ ప్లాట్లను అమ్మడం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల ఆదాయం వచ్చినట్లు బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతమ్ వెల్లడించారు. హౌసింగ్ బోర్డు సౌత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆధ్వర్యంలో ఈ బహిరంగ వేలాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇక ఈ వేలంలో అతి తక్కువగా చదరపు గజానికి రూ.36 వేల ధర పలికింది. దీంతో సగటున ఒక్కో చదరపు గజం రూ.44,285కు విక్రయం అయినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.మరోవైపు.. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పలు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్లాట్లను వేలం వేయడానికి హౌసింగ్ బోర్డు ఇటీవలె నోటిఫికేషన్ విడుదల చేసింది. గచ్చిబౌలి, లింగంపల్లి, కూకట్‌పల్లి, చింతల్, కుత్బుల్లాపూర్, నిజాంపేట ప్రాంతాల్లో ఈ ప్లాట్లు ఉన్నట్లు వెల్లడించింది. భరత్ నగర్ మెట్రో స్టేషన్ వద్ద 1106గజాలు.. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో 266 గజాలు.. బౌరంపేటలో 2,600 గజాలు, చింతల్ హౌసింగ్ బోర్డు కాలనీలో 6 ప్లాట్లు.. గచ్చిబౌలి హౌసింగ్ బోర్డు కాలనీలో 3 ప్లాట్లు, నిజాంపేటలో ఒక ప్లాటుఉందని తెలిపారు. ఈ స్థలాలకు ఈనెల 23వ తేదీన వేలం నిర్వహించనున్నట్టు వీపీ గౌతమ్ తెలిపారు. వేలం రోజు ఉదయం నాటికి డీడీ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని స్పష్టం చేశారు.



## ఆయనే నాకు సెకండ్ లైఫ్ ఇచ్చారు: వరలక్ష్మి శరత్ కుమార్

### డైరెక్టర్ గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన వరలక్ష్మి

తన విలక్షణ నటనతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకున్న నటి వరలక్ష్మి శరత్‌కుమార్. సీనియర్ నటుడు శరత్ కుమార్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి వచ్చిన వరలక్ష్మి... ఆ తర్వాత ఇండస్ట్రీలో తన కాళ్లపై తాను నిలబడింది. ఇప్పుడు దర్శకురాలిగా తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. డైరెక్టర్ గా తన మొదటి చిత్రం 'సరస్వతి'తో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ... "డైరెక్టర్ గోపీచంద్ మలినేని సార్ నా గురువు, మెంటార్, గైడ్. ఆయన కారణంగానే నేను ఈ రోజు ఇక్కడ ఉన్నాను. ఆయనే నాకు సెకండ్ లైఫ్ ఇచ్చారు" అంటూ ఆమె భావోద్వేగానికి గురైంది. ఇండస్ట్రీలో అమ్మాయిలు సర్వైవ్ అవడం చాలా కష్టమని, వారికి సపోర్ట్ ఇవ్వాలని ఆమె కోరింది. కనబడకుండా పోయిన కూతురి కోసం ఒక అమ్మ ఎంత దూరం వెళుతుందో చూపించే కథాంశంతో 'సరస్వతి' తెరకెక్కుతోంది. ఈ సినిమాలో వరలక్ష్మితో పాటు ప్రియమణి, ప్రకాశ్ రాజ్ తదితరులు నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. దోసా డైరీస్ బ్యానర్ పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# బెంగళూరులో ఏఎంబీ సినిమాస్... డాల్బీ విజన్ ఆస్వాదించిన మహేశ్ బాబు

### తమ కలలను సాకారం చేస్తున్న ఏఎంబీ బృందాన్ని చూసి గర్వంగా ఉందన్న మహేశ్





టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ఇటీవల బెంగళూరులో పర్యటించారు. అక్కడ కొత్తగా ప్రారంభమైన తమ ఏఎంబీ సినిమాస్ మల్టీప్లెక్స్‌ను ఆయన సందర్శించారు. దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా డాల్బీ విజన్ టెక్నాలజీతో ఏర్పాటైన ఈ థియేటర్‌లో సినిమా చూసి అద్భుతమైన అనుభూతిని పొందానని వెల్లడించారు. ఈ సందర్భంగా తనపై అభిమానులు చూపిన ప్రేమకు ముగ్ధుడైన మహేశ్, తన సంతోషాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "సౌత్ ఇండియాలోనే మొదటి డాల్బీ విజన్‌ను మా ఏఎంబీ సినిమాస్ బెంగళూరులో అనుభవించడం చాలా ప్రత్యేకంగా అనిపించింది. నన్ను చూడటానికి ఎంతో దూరం నుంచి వచ్చిన అభిమానులను కలవడం కూడా అంతే సంతోషాన్నిచ్చింది. బెంగళూరు చూపిన ఈ ప్రేమకు నేను వినమ్రుడినయ్యాను. గాలి నిండా ప్రేమే నిండిపోయింది" అని మహేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అదేవిధంగా, తమ కలలను సాకారం చేయడానికి అహర్నిశలు శ్రమించిన ఏఎంబీ సినిమాస్ బృందాన్ని చూసి గర్వంగా ఉందని ప్రశంసించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఏఎంబీ సినిమాస్ విజయవంతంగా నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బెంగళూరులోనూ తమ బ్రాంచ్‌ను విస్తరించడం ద్వారా మహేశ్ బాబు వ్యాపార రంగంలో మరో ముందడుగు వేశారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలు, మహేశ్ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## గేమ్‌మాస్టర్ ఎవరు?

'మీరు నా నుంచి ఏం కోరుకుంటున్నారో.. ఏం మిస్ అవుతున్నారో అనే విషయాలన్నింటిని నేను గమనిస్తున్నా. 'ఫలక్‌నుమా దాస్' తీయకముందు నాలో ఓ కసి ఉండేది. ఈ సినిమాకు ముందు అది పదింతలు పెరిగింది. పిల్లలు, సున్నిత మనస్కులు ఈ సినిమాకు దూరంగా ఉండండి' అన్నారు విశ్వక్‌సేన్. ఆయన కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన మూవీ 'కల్ట్'. తారక్ సినిమాస్ పతాకంపై సందీప్ కాకరాల నిర్మిస్తున్నారు. ఇండియన్ తొలి స్లాషర్ జానర్ (హింస, రక్తపాతంతో కూడిన) మూవీగా వాస్తవ సంఘటనల ప్రేరణతో ఈ చిత్రాన్ని రూపొందించారు. శనివారం టీజర్‌ను లాంచ్ చేశారు. గోవా పబ్‌లో పార్టీ హోస్ట్ మొదలుపెట్టే ఓ ప్రాణాంతకమైన ఆటలో ఓ మిత్రబృందం ఎలా చిక్కుకుంది? ఒక్కొక్కరిని హతమారుస్తూ ముందుకుసాగే ఈ కథలో అసలు గేమ్ మాస్టర్ ఎవరు? అతను రక్షకుడా? ప్రమాదకారుడా? అనే ప్రశ్నలతో టీజర్ ఆసాంతం ఉత్కంఠను పంచింది. ఈ సినిమాలో వందమంది కొత్త నటీనటులున్నారని విశ్వక్‌సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర మాటల రచయిత తరుణ్‌భాస్కర్, సంగీత దర్శకుడు రవిబస్రూర్‌తో పాటు చిత్ర ప్రధాన తారాగణమంతా పాల్గొన్నారు. గాయత్రీ భరద్వాజ్, తారక్ పొన్నప, మురళీశర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, నిర్మాత, దర్శకత్వం: విశ్వక్‌సేన్.

## గర్భవతిగానే సినిమా చేశా: లావణ్య త్రిపాఠి

### సినిమా మొదలైన తర్వాత తనకు ప్రెగ్నెన్సీ అని తెలిసిందని వెల్లడి

మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో యాక్టివ్‌గా కొనసాగుతోంది. ఇటీవలే ఆమె పండంటి బాబుకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. మరోవైపు, ఆమె ప్రధాన పాత్ర పోషించిన 'సతీ లీలావతి' మార్చి 6న విడుదలకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమోషన్స్‌లో భాగంగా యాంకర్ సుమ కనకాలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లావణ్య తన ప్రెగ్నెన్సీ సమయంలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకుంది. "ఈ సినిమా పనులు మొదలైన తర్వాత నాకు ప్రెగ్నెన్సీ అని తెలిసింది. సినిమాకు 'నో' చెబితే నిర్మాతలకు నష్టం అవుతుందని భావించాను. అందుకే గర్భవతిగానే షూటింగ్ చేశాను. వాంతులు అయ్యాక కూడా సెట్‌కి వెళ్లేదాన్ని. మైగ్రేన్ వచ్చినప్పుడు టాబ్లెట్స్ వేసుకుని షూట్ చేసేదాన్ని" అని లావణ్య వెల్లడించింది. యాక్షన్ సన్నివేశాలు చేయాల్సి వచ్చినప్పుడు ఎంతో భయం వేసేదని, ప్రతి షెడ్యూల్ ముగిసిన తర్వాత ఆసుపత్రికి వెళ్లి చెకప్ చేయించుకునేదాన్నని చెప్పింది. మూడు నెలల్లోపే షూటింగ్ పూర్తి చేసేలా ప్లాన్ చేశారని తెలిపింది. డ్యాన్స్ సీక్వెన్స్ సమయంలో కూడా భయం వేసిందని, కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ తన పరిస్థితిని అర్థం చేసుకుని స్టెప్స్ సర్దుబాటు చేశారని చెప్పింది. బేబీ బంప్ కనిపించకుండా కాస్ట్యూమ్స్ లూజ్‌గా డిజైన్ చేయించారని వెల్లడించింది. నాలుగో నెలలో కొన్ని సన్నివేశాలు ప్యాచ్‌వర్క్ చేయాల్సి వచ్చిందని తెలిపింది. ఇంట్లోవాళ్లు మొదట భయపడినా, చివరికి పూర్తి సపోర్ట్ ఇచ్చారని, ముఖ్యంగా భర్త వరుణ్ చాలా అండగా నిలిచారని లావణ్య చెప్పింది. డాక్టర్లు ఎక్కువ ప్రయాణాలు చేయొద్దని చెప్పారని... అయితే, షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగేది కాబట్టి పొద్దున్నే లేచి వెళ్లడం కష్టంగా అనిపించేదని తెలిపారు. "ప్రెగ్నెన్సీ విషయం షూటింగ్ టీమ్‌కు మొదట్లో తెలియదు. తెలిస్తే ప్రత్యేకంగా చూస్తారేమోనని భయంతో చెప్పలేదు" అని ఆమె వెల్లడించింది.





## గాడ్స్ అండ్ సోల్జర్స్

రఫ్ నోట్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న ద్విభాషా చిత్రం 'గాడ్స్ అండ్ సోల్జర్స్'. ఆరి అరుజునన్, రాజ్‌తరుణ్, భరత్, అమూ అభిరామి, కిశోర్ ఇందులో ప్రధాన పాత్రధారులు. సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం చిత్రీకరణ పూర్తి చేసుకున్నది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైంది. వాస్తవిక సంఘటనలతో వాణిజ్య అంశాల మేళవింపుగా ఈ సినిమా రూపొందుతున్నదని, ఈ సినిమాకోసం అందరూ ప్రాణం పెట్టి పనిచేశారని, కథాపరంగా, సాంకేతికంగా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని పంచే సినిమా ఇదని, త్వరలోనే టీజర్‌ని విడుదల చేయనున్నామని, సినిమా విడుదల తేదీని త్వరలో తెలియజేస్తామని మేకర్స్ చెప్పారు.



## గ్లోబల్ స్టార్ కాబోతున్న ప్రియమణి!

### ఇండో-అమెరికన్ మూవీలో నటించబోతున్న ప్రియమణి

టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్లిన ప్రియమణి... పలు వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తూ బిజీగా ఉంటోంది. ఇప్పుడు హాలీవుడ్ మూవీలో నటించేందుకు సిద్ధమవుతోంది. ఇండో-అమెరికన్ చిత్రంలో ప్రియమణి ప్రధాన పాత్రకు ఎంపికయింది. బాలీవుడ్ నటుడు మోహిత్ రైనాతో కలిసి ఆమె ఈ అంతర్జాతీయ చిత్రంలో నటించబోతోంది.హర్ష్ మహదేశ్వర్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను అమెరికాకు చెందిన రెడ్ బైసన్ ప్రొడక్షన్స్, ముంబైలోని అజూర్ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా నిర్మాణ సంస్థలు అధికారికంగా ప్రకటించాయి.భారతీయ, అమెరికా సంస్కృతుల కలయికతో, ఒక వలస కుటుంబం ఎదుర్కొనే భావోద్వేగపూరిత ప్రయాణమే ఈ సినిమా కథాంశం. హాలీవుడ్ సూపర్ హిట్ సినిమాలకు పనిచేసిన అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తుండటం గమనార్హం. ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ లో ప్రారంభం కానుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.